www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 11 డిసెంబర్ 2025

పెదవేగి ఎస్ఐగా హరిగోపాల్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పెదవేగి

పెదవేగి ఎస్ఐగా ఎం.హరిగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన ఏలూరులో జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా హరిగోపాల్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పని చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్ఐ

సంక్రాంతికి రెడీ..

- కోడిపందేలకు ఉమ్మడి జిల్లాలో ముందస్తు ఏర్పాట్లు
- ప్రత్యేక ట్రైనర్లతో కోళ్లకు శిక్షణ ఇస్తున్న నిర్వాహకులు
- ఇప్పటికే సంక్రాంతికి హోటళ్లు బుకింగ్
- రెండు జిల్లాల్లో రూ.కోటీ 50 లక్షల వరకూ హోటళ్ల బిజినెస్
- కోడి పందేల బరుల ఏర్పాటుపై కూటమి నేతలు పోటీ

ప్రజాశక్తి - భీమవరం

తెలుగువారి సంప్రదాయ పండుగ సంక్రాంతి. ఎక్కడెక్కడో స్థిరపడిన వారు సంక్రాంతికి మాత్రం సొంత ఊరికొచ్చి ఇంటిల్లిపాది ఆనందంగా పండగ జరుపుకుంటారు. సంక్రాంతి పండుగకు నెల రోజులు సమయం ఉన్నప్పటికీ ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి పండుగకు ముందస్తు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఒకవైపు పందేలకు కోళ్లను రెడీ చేస్తున్నారు. ప్రత్యేక ట్రైనర్లతో కోళ్లకు శిక్షణ ఇస్తున్నారు. మరోవైపు హోటళ్లు అన్నీ అడ్వాన్స్ బుకింగ్ జరిగిపోతున్నాయి. ఇదిలా ఉంటే కోడిపందేల బరుల నిర్వాహకులు, పందెంరాయుళ్లు ఇప్పటికే బేరసారాలు మొదలు పెట్టేశారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగకు ఉమ్మడి జిల్లా రెడీ అవుతోంది.

సంక్రాంతి సాంప్రదాయ ముసుగులో కోడిపందేలు, జూద క్రీడలు నిర్వహించడం ఏటా పరిపాటిగా మారింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా సుమారు 400 వరకూ బరుల్లో కోడిపందేలు నిర్వహిస్తుంటారు. రెండు జిల్లాల్లో కోడిపందేల మాటున సుమారు రూ.300 కోట్లు, జూదక్రీడల మాటున సుమారు మరో రూ.150 కోట్లు చేతులు మారుతున్నాయంటే అతిశయోక్తి కాదు. అలాగే హోటళ్ల బుకింగ్, టిఫిన్‌బండారాలు కలుపుకుని రూ.కోటీ 50 లక్షల వరకూ చేతులు మారుతున్నట్లు అంచనా. అయితే సంక్రాంతి పండుగకు మరో నెల రోజులు సమయం ఉన్నప్పటికీ ఏర్పాట్లు ముమ్మరంగా జరిగిపోతున్నాయి. కోడిపందేలు తిలకించేందుకు సినీ, రాజకీయ ప్రముఖులు తరలివస్తుంటారు. అందుకు తగ్గట్టుగానే పుంజుల పెంపకంలో పందెంరాయుళ్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎక్కువ మంది ఇల్లు, తమ మకాంల వద్ద పుంజులు పెంచితే దేశ విదేశాల నుంచి వచ్చేవారు ప్రత్యేక ట్రైనర్లతో కోళ్లకు శిక్షణ ఇస్తుంటారు. కోళ్ల పెంపకం వద్ద పనిచేసే వారికి నెలకు రూ.15 నుంచి రూ. 25 వేల వరకూ జీతాలు అందించి మరీ పుంజులు పెంపకం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక మేత, మందులతో ఒక్కో పుంజుకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకూ ఖర్చవుతుందంటున్నారు. వీటి జాతి, రంగు, రకం బట్టి రూ.50 వేల నుంచి లక్షల్లో పలుకుతాయని చెబుతున్నారు. మామూలుగా ఇళ్ల వద్ద పెంచే పుంజులు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకూ అమ్ముతుంటారు. పండుగకు నాలుగు వేల పుంజుల అమ్మకాలు సాగుతాయని నిర్వాహకులు తెలిపారు. వీటి ద్వారా రూ.10 కోట్లు వ్యాపారం సాగుతుందని అంచనా. జిల్లాలోని భీమవరం, పాలకోడేరు, ఉండి, ఆకివీడు, పాలకొల్లు, కాళ్ల మండలాల్లో 200కు పైగా నాటు కోళ్ల పెంపకం కేంద్రాలు నడుస్తున్నాయి. అయితే ప్రస్తుతం పందేలకు పుంజులు రెడీ చేస్తున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా వాటికి కావాల్సిన శిక్షణ, మేత మందులు అందించి పందేలకు సమాయత్తం చేయడంలో పందేల నిర్వాహకులు నిమగ్నమయ్యారు. ఇదిలా ఉంటే బరుల ఏర్పాటుపై బేరసారాలు జరుగుతున్నాయి. గ్రామాల్లో పోటాపోటీగా బరులు ఏర్పాటు చేసేందుకు కూటమి నేతలు సిద్ధమవుతున్నారు.

అడ్వాన్స్ బుకింగ్స్‌తో హోటళ్లు బిజీబిజీ

ఉమ్మడి జిల్లాకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి జనం భారీగా తరలివస్తారు. దీంతో పండుగ నాలుగు రోజులు జిల్లాలో ఉండడానికి హోటళ్లను ముందుగానే బుక్ చేసుకుంటారు. పండుగ సమయంలో హోటళ్లు దొరకడం కష్టం. హోటల్ రూమ్ కోసం ఎంత రేటు పెట్టినా రూమ్ దొరకని పరిస్థితి ఉంటుంది. సాధారణ లాడ్జీల నుంచి పెద్ద హోటళ్ల వరకూ ఫుల్ డిమాండ్ ఉంటుంది. కొందరు విడిది ఇళ్లు, కళ్యాణ మండపాల్లోని రూమ్‌లు సైతం సంక్రాంతి సమయంలో అద్దెకిస్తుంటారు. పశ్చిమగోదావరి జిల్లాలో పెద్ద హోటళ్లు 20, సాధారణ హోటళ్లు 25, లాడ్జీలు 20 వరకూ ఉన్నాయి. అలాగే రూమ్‌లతో కలిసి ఉన్న కళ్యాణ మండపాలు దాదాపు 50 నుంచి 60 వరకూ ఉన్నాయి. ఏలూరు జిల్లాలో కూడా ఇదే స్థాయిలో ఉన్నాయి. జనవరి 10 నుంచి 20వ తేదీ వరకూ 10 రోజుల్లో హోటళ్లు, లాడ్జీలు, కళ్యాణ మండపాలపై ఏటా రూ.కోటీ 50 లక్షల వరకూ వ్యాపారం జరుగుతోంది. సాధారణ రోజుల్లో నెలకు రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యాపారం జరుగుతుంది.

సంక్రాంతికి హోటళ్ల రూమ్ ప్యాకేజీ రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకూ ఉంటుంది. ఈ ఏడాది కూడా నవంబరు నుంచే జిల్లాలోని హోటళ్ల రూమ్‌ల బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే జిల్లాలోని ప్రముఖ హోటళ్లలో రూమ్‌లన్నీ జనవరి 10 నుంచి 20వ తేదీ వరకూ బుకింగ్ అయిపోయాయి. పెద్ద హోటళ్ల రూమ్‌లు మొత్తం అడ్వాన్స్ బుకింగ్ కాగా లాడ్జీల్లో రూములు 90 శాతం బుకింగ్ పూర్తయ్యాయి. భీమవరం తర్వాత తణుకు, పాలకొల్లు, నరసాపురం, తాడేపల్లిగూడెం పట్టణాల్లో సంక్రాంతికి ముందే బుక్ చేసుకున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వచ్చే వారు అధికంగా రూమ్‌లు బుక్ చేసుకున్నట్లు హోటళ్ల మేనేజర్లు చెబుతున్నారు.

టెట్‌పై ప్రభుత్వాలు రివ్యూటీ పిటీషన్లు వేయాలి

యుటిఎఫ్ ఆధ్వర్యాన నిరసన ర్యాలీలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరులో వినతి అందిస్తున్న నేతలు

నూజివీడులో ఉపాధ్యాయుల ర్యాలీ

టెట్ పరీక్షపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటీషన్లు వేయాలని, విద్యాహక్కు చట్టానికి తగు సవరణలు చేయాలని కోరుతూ బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏలూరు ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ముందుగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్ మాట్లాడుతూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు అందరూ రెండు సంవత్సరాల్లోపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ తప్పని సరిగా పాస్ కావాలని, లేకుంటే వారిని సర్వీస్ నుండి తొలగించాలని 2025 సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందన్నారు. అయితే సదరు తీర్పు వల్ల మన రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడిందని తెలిపారు. డిఎస్‌సిల ద్వారా నియామకం, సర్వీస్‌లో అనేక శిక్షణలు పొందిన తర్వాత కూడా సర్వీస్ కొనసాగాలంటే టెట్ పరీక్ష పాస్ కావవాల్సిందే అని కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటీషన్ వేయడం లేదా విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(2)లో మార్పులు చేయాల్సి ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మన రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేయాలని, చేసినా మా ప్రాతినిధ్యం మేరకు విద్యాశాఖామంత్రి కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రివ్యూ పిటీషన్ వేయనున్నట్లు ప్రకటించారని, అయతే అది దాఖలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయుల ఆందోళనను పరిగణనలోకి తీసుకుని సత్వరమే వారి సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు బి.సుభాషిణి, కోశాధికారి జివి.రంగమోహన్, సహాధ్యక్షులు ఎస్.సుధారాణి, కార్యదర్శులు అంజనాదేవి, నంబూరి రాంబాబు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్: యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బత్తుల అనురాధ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల కోర్టు తీర్పు తీవ్ర ఆందోళన కల్గిస్తుందన్నారు. డిఎస్‌సి ద్వారా ఉద్యోగం సాధించిన టీచర్స్ సర్వీసులో ఉండగా అనేక శిక్షణలు పొందినట్లు చెప్పారు. కొత్తగా టెట్ తప్పనిసరి చేయడం దారుణమని, విద్యాహక్కు చట్టంలో మార్పులు తీసుకురావాలన్నారు. టెట్‌పై ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో దావా దాఖలు చేయాలని, ఉపాధ్యాయులకు జరుగుతున్న నష్టం నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందించామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

'పోలవరం'లో నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను కలపాలి

ప్రజాశక్తి - టి.నర్సాపురం

రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం కేంద్రంగా ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం తోపాటు నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీ గ్రామాలనూ కలపాలని కోరుతూ బుధవారం పోలవరం జిల్లా జెఎసి ఆధ్వర్యంలో మండలంలోని మర్రిగూడెం గ్రామ సచివాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు కురసం నిరీక్షణరావు, గుడెల్లి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం లేకపోవడం బాధాకరమన్నారు. రంపచోడవరం కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని గిరిజన మండలాలతోపాటు టి.నర్సాపురం,

జెఎసి ఆధ్వర్యాన వినతి

కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, గోపాలపురం మండలాల్లో ఐదో షెడ్యూల్డ్‌లో లేని 28 గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్డ్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. నాన్ షెడ్యూల్డ్‌లో గిరిజనులుగా ఉన్నప్పటికీ వారు గిరిజనేతరులుగా బతకాల్సి వస్తుందన్నారు. ఐదో షెడ్యూల్డ్ గ్రామాలతో కలిసి ఉన్న తమ గ్రామాలను విడదీశారని, దీంతో గిరిజన హక్కులు, సంక్షేమ ఫలాలు గిరిజనులకు అందని ద్రాక్షగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రకటించిన పోలవరం జిల్లాలో నాన్‌షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న గిరిజన గ్రామాలన్నింటినీ షెడ్యూల్డ్ ప్రాంతాలతో కలిపి తమకు న్యాయం చేయాలని కోరారు.


వినతి అందిస్తున్న నేతలు

రూ.1.54 కోట్లతో అభివృద్ధి పనులు

మంత్రి కొలుసు పార్థసారధి


పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పార్థసారధి, నేతలు

ప్రజాశక్తి - ముసునూరు

సిఎం చంద్రబాబు ఆకాంక్ష మేరకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముసునూరులో సుమారు రూ.43 లక్షలతో సీసీ రోడ్ల శంకుస్థాపన, యాదవులు కమ్యూనిటీ హాల్‌కు రూ.20 లక్షలతో శంకుస్థాపన, గుళ్లపూడిలో జలజీవన్ మిషన్ ద్వారా పనులకు రూ.59 లక్షలతోపాటు మరో రూ.32 లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలతో మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామన్నారు. రాష్ట్రంలో అన్ని తరగతుల ప్రజలు మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. మహిళలు తెలిపిన ఇళ్ల స్థలాలు, ఇంటి రుణాల సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. విద్యుత్ శాఖాధికారులతో మాట్లాడి గ్రామస్తులకు ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ లైన్లను మార్చాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు గద్దె రఘుబాబు, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి కొండేటి బాబి, మేదరమెట్ల సురేంద్ర, గద్దల మోహన్‌రావు, సూర్యదేవర శ్రీనివాసరావు, దేవినేని డలరామ్, దేవినేని శ్రీధర్, పొట్లూరి మహేంద్రవర్మ, లక్ష్మీప్రసన్న, తోట శ్రీను, టి.రంగరావు, పార్టీ గ్రామాధ్యక్షులు గార్లపాటి నరసింహారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2025 బుధవారం ఏలూరులో ప్రశాంతంగా జరిగింది. వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పరీక్షకు మొత్తం 175 మందికి 159 మంది హాజరవ్వగా, 16 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన రెండో విడత పరీక్షకు మొత్తం 175 మందికి 154 మంది హాజరయ్యారు. 21 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. జిల్లాలో ఏలూరు కేంద్రంగా సిద్ధార్థక్వెస్ట్, సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా కేటాయించినప్పటికీ తొలిరోజు సిద్ధార్థ క్వెస్ట్‌లో మాత్రమే పరీక్ష నిర్వహించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఇఒ ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు.


అభ్యర్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

పేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు మెప్మా కృషి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

పట్టణ పేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కృషి చేస్తుందని కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం మెప్మా 2024-25 వార్షిక సంచికను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు మెప్మా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ముఖ్యంగా మహిళల ఆర్థిక సాధికారత కోసం కృషి చేస్తుందని అన్నారు. ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త అనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పట్టణ మహిళలకు ఆర్థిక సహకారం, శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా సుస్థిర జీవనోపాధులను ఏర్పాటు చేయడంలో టెక్నాలజీని జోడించి వినూత్న రీతిలో వివిధ అవకాశాలను కల్పిస్తుందన్నారు. మహిళలు, నిరుపేదలు ప్రభుత్వం అందించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో పీడీ పి.మాధవి, జీవనోపాధుల జిల్లా సమన్వయకర్త మహాలక్ష్మి, సంస్థాగత నిపుణులు ఎం.రమేష్ పాల్గొన్నారు.

వార్షిక సంచికను ఆవిష్కరించిన కలెక్టర్ వెట్రిసెల్వి

స్వయం ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మహిళల స్వయం ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యమని పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని కామయ్యపాలెంలో ఆముదాలపల్లి నాగతులసి డిఆర్‌డిఎ నుంచి ఉన్నతి పథకంలో మంజూరైన ఎగ్ కార్ట్‌మిషన్‌ను ఎంఎల్ఎ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యాపార వృద్ధికి రూ.లక్ష రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం బి.శ్రీనివాస్, సీసీలు అరుణ, దుర్గారావు, కూటమి నాయకులు అరుణ్, లక్ష్మణ్, అనిల్, మధు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఎగ్‌కార్ట్ మిషన్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ బాలరాజు

మీరు కలెక్టర్‌ను కలవండి

వివాదాస్పదమైన ఐటిడిఎ పిఒ వ్యాఖ్యలు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

'మీ సమస్య ఇప్పటికే కలెక్టర్‌గారి దృష్టిలో పెట్టాను. త్వరలోనే పరిష్కరించే అవకాశం ఉంది. ఇంకా ఏమైనా ఉంటే నేరుగా కలెక్టర్‌ను కలవండి.. నన్ను కలవడం వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదు' అని ఐటిడిఎ పిఒ రాములు నాయక్ చేసిన వ్యాఖ్యలు ఒకింత వివాదాస్పదమయ్యాయి. బుట్టాయగూడెం మండలం కోటరామచంద్రపురం ఐటిడిఎ కార్యాలయంలో బుధవారం గిరిజన దర్బార్ నిర్వహించారు. వేలేరుపాడు మండలం పేరంటాలపల్లి గ్రామస్తులు పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేశారు. వారికి బుట్టాయగూడెం మండలం దొరమామిడిలో చెరువు సమీపంలో ఇళ్ల నిర్మాణానికి స్థలం కేటాయించారు. అయితే చెరువు కింద ఇళ్ల నిర్మాణం వల్ల ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, తమకు జీలుగుమిల్లి మండలంలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించాలని గతంలోనే పేరంటాలపల్లివాసులు ఐటిడిఎ పిఒకు వినతి అందించారు. అయితే దీనిపై ఎటువంటి స్పందనా లేకపోవడంతో తమ సమస్యను ఇటీవల వేలేరుపాడు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. నిర్వాసితులకు సంబంధించి భూమికి భూమిగానీ, ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన స్థలాలనుగాని కేటాయించేది ఐటిడిఐ పిఒ మాత్రమేనని, ఆయనకు మీ సమస్యను గిరిజన దర్బార్లో తెలియజేయాలని పిఒ సూచించారు. దీంతో పేరంటాపల్లి గిరిజనులు బుధవారం గిరిజన దర్బార్‌లో తమ సమస్యలను విన్నవించేందుకు మంగళవారం సాయంత్రమే ఐటిడిఎ కార్యాలయానికి చేరుకున్నారు. రాత్రంతా అక్కడే ఉండి బుధవారం తమ సమస్యను అధికారులకు వివరించేందుకు ప్రయత్నించారు. దీనిపై ఐటిడిఎ పిఒ రాములునాయక్ స్పందిస్తూ 'మీరు పదేపదే ఐటిడిఎకు రావాల్సిన అవసరం లేదు. కలెక్టర్‌గారి దృష్టిలో మీ సమస్య ఉంది. ఇంకేమైనా ఉంటే కలెక్టర్‌నే కలవండి' అని అన్నారు. ఆపై 'మీరు ఖర్చు పెట్టుకుని ఇక్కడకు రావడం ఎందుకు.. మీరు మీ ఊరెళ్లిపోండి' అని సూచించారు. దీనిపై బాధిత గిరిజనులు మాత్రం తమ సమస్య పరిష్కారమయ్యేది ఎప్పటికని, ఇప్పటికే తహశీల్దార్, ఐటిడిఎ పిఒతోపాటు రాజమండ్రి వెళ్లి పోలవరం అధికారిని కూడా కలిసి వినతిపత్రాలు ఇచ్చామని, ఎటువంటి స్పందనా లేదని వాపోయారు. దాంతో మళ్లీ ఐటిడిఎకు వచ్చామని, ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

దీనిపై ఐటిడిఎ పిఒ రాములునాయక్ వివరణ కోరగా 'తాను సున్నితంగానే ఈ సమస్యపై ఇప్పటికే కలెక్టర్‌కు రాశాను. కలెక్టర్ త్వరలో పరిష్కరించే అవకాశం ఉంది' అని తెలిపానన్నారు. తరచూ ఐటిడిఎకు రావడం ఖర్చు ఎందుకని సూచించానే తప్ప తానేమీ వేరే విధంగా మాట్లాడలేదని తెలిపారు.

చావు, పుట్టుకల్లోనూ అవినీతి..!

ధ్రువపత్రాల జారీలో ఉద్యోగి అక్రమాలకు పాల్పడ్డారని వ్యక్తి ఫిర్యాదు

ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేపడతాం

డిఎంహెచ్ఒ పిజె.అమృతం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కాదేది అవినీతికి అనర్హం అన్నట్లుగా చివరికి చావు, పుట్టుకలను కూడా తనకు అనుకూలంగా మార్చుకుని రూ.లక్షలు కాజేసి నకిలీ ధ్రువపత్రాలు జారీ చేసిన ఏలూరు నగరపాలక సంస్థ ఉద్యోగి జనన, మరణ సబ్ రిజిస్ట్రార్ అక్రమాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ వ్యక్తి జనన, మరణ ధ్రువపత్రాల రిజిస్ట్రార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పిజె.అమృతంకు 2025 నవంబర్ 29న ఫిర్యాదు చేశారు. ఏలూరు నగరపాలక సంస్థ జనన, మరణ విభాగంలో సబ్ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న తుంపాల రాజగోపాల్ 89 నకిలీ జనన ధ్రువ పత్రాలు, ఏడు మరణ ధ్రువపత్రాలు నకిలీవి జారీ చేసినట్లుగా ఓ వ్యక్తి వివరాలతో సహా ఫిర్యాదు చేశారు. ఒక్కొక్క జనన ధ్రువపత్రానికి రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు వసూలు చేశారని, పాస్‌పోర్ట్, ప్రభుత్వ ఉద్యోగాల కోసం అయితే మరింత అదనంగా నగదు తీసుకున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. ధ్రువపత్రం అవసరమైన వారి పరిస్థితిని బట్టి వసూళ్లు జరిగేవని, మరణ ధ్రుపత్రానికైతే రూ.50 వేల నుంచి రూ.75 వేల వరకు, ఆస్తి తగాదాలకు సంబంధించి, కుటుంబ సభ్యుల పత్రాల కోసం, తదితర వాటికి అయితే మరింత అదనంగా వసూలు చేశారని తెలిపారు. 2018లో తుంపాల రాజగోపాల్ రిజిస్టర్లలో దిద్దుబాటులు చేసి జారీ చేసిన నకిలీ మరణ ధ్రువపత్రానికి సంబంధించి సుమారు ఒక సంవత్సర కాలం పాటు సస్పెన్షన్‌కు గురయ్యారని, ఇటీవల సదరు సస్పెన్షన్ కాలానికి సంబంధించి నగరపాలక సంస్థ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అధిక మొత్తంలో లంచాలు ఇచ్చి ఎటువంటి చర్యలు లేకుండా చేసుకోవడమే కాకుండా తనకు రావాల్సిన జీత భత్యాలు సైతం పెండింగ్ లేకుండా తీసుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సదరు ఉద్యోగి ఇటీవల శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొంది ఏలూరు నగరపాలకసంస్థ, శానిటర్ సర్కిల్-2లో పనిచేస్తూ కూడా అక్రమార్జనలో ఆరితేరిన వీరి పూర్వపు కార్య స్థానమైన జనన, మరణ సబ్ రిజిస్ట్రార్‌గా నగరపాలక సంస్థ అధికారులను లంచాలతో ప్రసన్నం చేసుకుని ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు తీసుకున్నారంటే ఈ ఉద్యోగికి నగరపాలక సంస్థలో ఏ స్థాయిలో పలుకుబడి ఉందో, ఈ స్థాయిలో లంచాలు వెదజల్లుతున్నారో అర్థం చేసుకోవచ్చు. తుంపాల రాజగోపాల్ జారీ చేసిన 89 నకిలీ జనన ధ్రువపత్రాలకు, ఏడు మరణ ధ్రువపత్రాలకు సంబంధించి పేర్లు తేదీలతో సహా ఫిర్యాదుదారుడు బయటపెట్టారు.

ఈ ధ్రువ పత్రాలకు సంబంధించిన రికార్డులు ఆన్‌లైన్‌లో మాత్రమే కనిపిస్తాయని, రికార్డుల్లో ఎక్కడా కూడా కనిపించవని ఫిర్యాదుదారుడు ఆరోపిస్తున్నారు. మరిన్ని వందల నకిలీ జనన మరణ ధ్రువపత్రాలు ఉన్నట్లుగా తన దృష్టిలో ఉందని, ప్రస్తుతం సమర్పించిన వాటిపై విచారణ పూర్తి చేసేలోపు ఆ వివరాలు కూడా ఇస్తానని, వాటికి సంబంధించిన వివరాల సేకరణ కూడా చేస్తున్నట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు.

ఒక స్థానంలో అక్రమాలకు పాల్పడి సస్పెండ్ అయిన వ్యక్తికి ప్రమోషన్ ఇవ్వడం, మళ్లీ అదే స్థానంలో ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు ఇవ్వడం అంటే ఏ స్థాయిలో అతనికి పలుకుబడి ఉందో అర్థం అవుతుంది. నగరపాలక సంస్థలో అన్ని తానై చక్రం తిప్పుతున్న వ్యక్తితో పాటు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విచారణ సమయంలో మొదటిగా ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న తుంపాల రాజగోపాల్‌ను సస్పెండ్ చేయాలని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి సదరు ఉద్యోగిపై నేరం రుజువైతే కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు కోరుతున్నారు. సస్పెండ్ చేయకుండా విచారణ సాగిస్తే అదే కార్యాలయంలో ఆ ఉద్యోగి విధులు నిర్వహిస్తున్నందున రికార్డులు తారుమారు అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పిజె.అమృతంను వివరణ కోరగా ఫిర్యాదు ఇంకా తనకు అందలేదని, ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేస్తానని తెలిపారు.

నవంబర్ 29వ తేదీన ఫిర్యాదు చేస్తే 12 రోజులు గడుస్తున్నప్పటికీ సదరు అధికారికి ఇంకా ఫిర్యాదు అందలేదం టే నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని కూడా సదర వ్యక్తి గుప్పెట్లో పెట్టు కున్నాడా అన్న అనుమానం రాకమానదు. ఇప్పటికైనా అధికా రులు ఈ విషయంపై సమగ్ర విచారణ చేస్తారో లేదో వేచి చూడాలి.

భూలక్ష్మి ఆరోపణలు అసత్యాలు

సూర్యకిరణ్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మైసన్నగూడెం గ్రామంలో గత వైసిపి ప్రభుత్వంలో భూమిలేని పేదలకు భూపంపిణీలో భాగంగా పంచాయతీ తీర్మానం, అసైన్‌మెంట్ కమిటీ ఆమోదంతో భూపంపిణీ చేసిన భూములను రద్దు చేస్తూ తన పేరున రికార్డులు చేయాలని జంగారెడ్డిగూడెం రెవెన్యూ అధికారులను గత రెండేళ్లుగా బెదిరింపులకు గురి చేయడమే కాకుండా లబ్ధిదారుడైన పేదలపై అనేక అక్రమ ఫిర్యాదులు గ్రామంలో రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో పెడుతున్నారు. దీనిపై రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్‌డిఒ ఇరు గ్రూపులకు నోటీసులు ఇచ్చి కోర్టుకు హాజరవ్వకుండా చట్ట విరుద్ధంగా అక్రమ పద్ధతిలో పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నమోదు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ భూమి విషయమై అధికారులు లంచాలు అడిగారంటూ, లబ్ధిదారులైన పేదలతో కుమ్మక్కయ్యారంటూ ఫిర్యాదులు చేయడమే కాకుండా లబ్ధిదారుల పంటను ధ్వంసం చేస్తూ అక్రమ కట్టడాలకు ప్రయత్నాలు చేశారు. దీనిపై ఫిర్యాదు చేయగా భూలక్ష్మి, అశోక్ కృష్ణ, తదితర వ్యక్తులపై పోలీస్ కేసు కూడా నమోదైంది. అయినప్పటికీ ఈ పద్ధతి మార్చుకోకుండా నా భార్య పేరు దీపకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని రద్దు చేయాలంటూ ఫిర్యాదులు అనేకమార్లు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని సూర్యకిరణ్ తెలిపారు. ఈ భూమికి సంబంధించిన వివరాలు అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ ఇలాంటి అసత్య ప్రచారాలతో ఫిర్యాదులు, పేపర్ స్టేట్‌మెంట్లు చేస్తున్నారని తెలిపారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

స్థానిక మాదేపల్లి ఆరో డివిజన్‌లో రోడ్లు, డ్రయినేజీ తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నగర కార్యదర్శి పంపన రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ప్రతినిధి బృందం ఆరో వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించింది. ఏలూరు నగరానికి ఆనుకుని ఉన్న



సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నేతలు

మాదేపల్లిలో తాగునీరు సైతం దొరకకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఉందన్నారు. డివిజన్‌లో వివిధ రోడ్ల మధ్యలో కనెక్టివిటీ లేకపోవడం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆగమేఘాల మీద కార్పొరేషన్‌లో విలీనం చేసుకున్నప్పటికీ ఆ స్థాయి సౌకర్యాలు కల్పించడంలో తీవ్రమైన లోపం కనిపిస్తుందన్నారు. పన్నుల భారం పెరిగినప్పటికీ సౌకర్యాల లేమితో మాదేపల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. మోండీలు కాలనీలో ఉన్న చిన్న కనెక్టివిటీ రోడ్డు నిర్మించడంలో నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్రమైన అసౌకర్యాలకు గురవుతున్నారని వాపోయారు. సిపిఎం ఆధ్వర్యంలో నగర మేయర్‌ను కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి సమస్యలు విన్నవిస్తామని, పరిష్కరించకపోతే ఆందోళనకు దిగుతామని చెప్పారు. ప్రతినిధి బృందంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు వైఎస్.కనకారావు, ఎం.ఇస్సాక్, గోపీ, అరుణకుమారి, నాయకులు జి.కోటేశ్వరరావు, సత్యనారాయణ, కొప్పాడ నరసింహస్వామి, తదితరులు ఉన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు 'ముక్త భారత్'

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు ప్రాజెక్టు పరిధిలోని సుబ్బమ్మ దేవి హైస్కూల్‌లో వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమం బాల్య వివాహాల ముక్త భారత్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ నరబుల్ పిల్లల రక్షణ, వారికి అందుబాటులో ఉన్న సేవలను వివరించారు. అనంతరం డిసిపిఒ సూరి చక్రవేణి మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య పథకాలపై విద్యార్థులకు అవగాహన ఇచ్చి, జిఒ-1 మేరకు ఎంఎస్‌కె, పంచాయతీ కార్యదర్శి, ఎఎన్ఎంలతో కమిటీ ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. సిడిపిఒ పద్మావతి మాట్లాడుతూ చిన్నపిల్లల సంరక్షణ, పోషణ స్థితి, రక్షణ చర్యల గురించి విద్యార్థులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ కామేష్, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది, కిశోర బాలికలు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం వైసిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో ఏలూరులో ఘనంగా నిర్వహించారు. పవర్‌పేట రైల్వేస్టేషన్ నుంచి ఆర్ఆర్.పేటలోని జివి.మాల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వంక రవీంద్ర, వైసిపి నగర అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాస్, మహిళా నాయకులు జుజ్జువరపు విజయనిర్మల, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

225 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - చింతలపూడి

స్థానిక ఆదర్శ విద్యా నికేతన్ పాఠశాలలో సత్తుపల్లికి చెందిన డాక్టర్ సురేష్ నామాల ఆధ్వర్యంలో గ్రామంలోని విద్యార్థులకు, పిల్లలకు బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సత్తుపల్లిలోని స్టార్ పిల్లల వైద్యశాల వైద్య నిపుణులు సురేష్ నామాల గ్రామంలోని 225 విద్యార్థులను వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. రాఘవపురం పిఎసిఎస్ అధ్యక్షుడు వెంకట రామయ్య, ఆదర్శ విద్యానికేతన్ ప్రిన్సిపల్ బొంతు లక్ష్మి,పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

బాలికకు గర్భం: వ్యక్తిపై పోక్సో కేసు

హాస్టల్ డిప్యూటీ వార్డెన్‌కు, హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసులు!

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

బాలికను గర్భిణిని చేసిన నిందితుడు బి.మంగారెడ్డిపై పోక్సో కేసు నమోదు చేయించినట్లు ఐటిడిఎ పిఒ కె.రాముల నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... బుట్టాయగూడెం మండలం మోతుగూడెం గ్రామానికి చెందిన ఓ బాలిక అంకన్నగూడెంలోని ఆశ్రమ బాలికల వసతి గృహంలో ఉంటూ పదో తరగతి చదువుతుంది. అయితే బాలిక అక్కకు మంగారెడ్డి అనే వ్యక్తితో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వారికి పిల్లలు పుట్టకపోవడంతో గత మే నెలలో బాలికను ఒప్పించి మంగారెడ్డితో వివాహం చేశారు. ఇటీవల బాలిక తీరుపై పాఠశాల యాజమాన్యానికి అనుమానం రావడంతో బాలికను ఆసుపత్రికి తరలించి వైద్య సిబ్బందితో పరీక్షలు చేయించగా గర్భిం దాల్చినట్లు గుర్తించారు. విషయం తెలుసుకుని బాలికను విచారించగా తన ఇష్టపూర్వకంగానే జరిగిందని చెప్తుందని తెలిపారు. అనంతరం బాలికను జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించి ఐసిడిఎస్, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉంచినట్లు తెలిపారు. బాలికను పెళ్లి పేరుతో వంచించడమే కాకుండా గర్భిణిని చేయడంపై పోక్సో కేసుతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయించి దర్యాప్తు చేస్తున్నట్లు పిఒ రాములునాయక్ తెలిపారు. ఈ ఘటనపై వసతి గృహ డిప్యూటీ వార్డెన్‌తో పాటు హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

కారు, బైక్ ఢీకొని ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

కారు, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన పెదవేగి మండలం జానంపేట రోడ్డులో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరు నగరంలో భోగేశ్వరరావు ఎక్సైజ్ శాఖలో స్క్వాడ్ సిఐగా పని చేస్తున్నారు. ఆయన హయ్యర్‌కు మహీంద్రా వాహనాన్ని తీసుకుని స్క్వాడ్ విభాగంలో వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో వీరి వాహనం బుధవారం సాయంత్రం చింతలపూడి నుంచి ఏలూరు వస్తుంది. ఏలూరు నగరంలోని ఏటిగట్టు ప్రాంతానికి చెందిన పి.చైతన్య వరప్రసాద్ (19), రామాలయం ఏటిగట్టు ప్రాంతానికి చెందిన పి.సాయికృష్ణలు ద్విచక్రవాహనంపై బయలుదేరి ఏలూరు నుంచి విజయరాయి వెళ్తున్నారు. మీరు వాహనం జానంపేట వంగూరు సమీపానికి చేరుకునేసరికి ముందుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టెక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ఎక్సైజ్ శాఖ అద్దె వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో యువకులు ఇద్దరు రోడ్డుపై పడి తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను వెంటనే స్థానికులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చైతన్య వరప్రసాద్ మృతి చెందాడు. సాయి కృష్ణ చికిత్స పొందుతున్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

సుమారు రూ.35 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

అంతర్ రాష్ట్రాలకు చెందిన పాత దొంగల ముఠాను మరోసారి ఏలూరు జిల్లా పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి భారీగా బంగారం, నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రూ.35 లక్షల విలువైన చోరీ సొత్తును రికవరీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం మధ్యాహ్నం విలేకర్ల సమావేశం నిర్వహించి ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల రెండో తేదీన ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణంలో కనిగళ్ల విశ్వనాథం ఇంట్లో, పాలుబోయిన లక్ష్మీనారాయణ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఎనిమిది రోజుల వ్యవధిలో చోరులను పట్టుకున్నారు. ద్వారకాతిరుమల సమీపంలో బుధవారం వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు, ఒక మహిళ అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారే దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. అంతేకాకుండా చిలకలపూడి, నరసాపురం, రాజమండ్రి, హైదరాబాద్, సనత్‌నగర్, ద్వారకాతిరుమల, తెలంగాణ రాచకొండ, వరంగల్ జిల్లా రఘునాథపల్లి ప్రాంతాల్లో వీరు దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి 184.5 గ్రాముల బంగారు ఆభరణాలను, రూ.రెండు లక్షల నగదును, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులు ఇప్పటికే పదుల కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వీరితో పాటుగా ప్రాపర్టీ

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

రిసీవర్‌ను కూడా అరెస్ట్ చేశామని తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పోలవరపు నాగదుర్గాప్రసాద్, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ఎర్రసాని లక్ష్మణరావు, గుత్తుల రవికుమార్, ఏలూరు తంగేళ్లమూడి ప్రాంతానికి చెందిన విశాఖ వసంత అనే మహిళను ప్రాపర్టీ రిసీవర్‌గా గుర్తించి అరెస్ట్ చేశామని ఎస్‌పి తెలిపారు. ఈ కేసును చేదించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సిఐ విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐ సుధీర్‌బాబు, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, ఎన్.శివకృష్ణ, ఎం.వెంకటేశ్వరరావు, హోంగార్డు జయప్రకాష్ బాబులను ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించి వీరికి ప్రశంసాపత్రాలు అందించారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్‌గా వసుధ

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ కె.వసుధ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఆమె రాజమండ్రి ఆర్ట్స్, మొవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బయోటెక్నాలజీ లెక్చరర్‌గా గతంలో సేవలందించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

పొగాకు సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పొగాకు సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలని సిటిఆర్ఐ హెడ్ వైవి.సుబ్బయ్య రైతులకు సూచించారు. స్థానిక జీలుగుమిల్లి సిటిఆర్ఐ కార్యాలయంలో పొగాకు సాగులో అవలంభించాల్సిన సాంకేతిక వినియోగం, వివిధ టెక్నాలజీలపై రైతులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర తేలిక ప్రాంత నేలల్లో ఎఫ్‌సిజె 11 నవీన సాగులో ఉత్తమ నాణ్యతకు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా వంద మంది రైతులకు ప్రో ట్రేలతో పాటు మీడియా ప్రెస్సింగ్ కిట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఫామ్ మేనేజర్ టి.రమేష్, సిబ్బంది ఎ.ప్రభు, శ్రీనివాసరావు, సుధాకర్, అన్నపూర్ణ, దుర్గారావు, పలువురు పొగాకు రైతులు పాల్గొన్నారు.

పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

ప్రజాశక్తి - కామవరపుకోట

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎంపిపి మేడవరపు వెంకట సత్య ఛాయా విజయలక్ష్మి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశం ఎంపిపి విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరిశెట్టిగూడెం సర్పంచి దేవరపల్లి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, హాజరు ఉన్నట్లుగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు ఉండటం లేదని చెప్పారు. ఎంపిపి విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు కడిమి రమేష్, వైస్ ఎంపిపి కనికెళ్ల రత్నకుమారి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, ఎంపిడిఒ బి.శ్రీనివాసులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్తును మార్చే శక్తి విద్యదే

ఎఎస్‌పి సుస్మిత

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

భవిష్యత్తును మార్చే శక్తి విద్యకే ఉందని జంగారెడ్డిగూడెం ఎఎస్‌పి సుస్మిత అన్నారు. స్థానిక గురుకుల పాఠశాలలో బుధవారం బాలికల్లో అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక ప్రేరణా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుస్మిత తొలుత విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. విద్య ప్రాధాన్యతను వివరించిన ఆమె బాలికలు నేడు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారన్నారు. పట్టుదలతో చదివితే లక్ష్యాలు సాధించడం కష్టం కాదని ప్రోత్సహించారు. మహిళా క్రికెట్ జట్టు వరల్డ్‌కప్ విజయాన్ని ఉదాహరణగా చూపారు. మొబైల్, టెక్నాలజీ చదువుకు మాత్రమే ఉపయోగించాలని, దారి తప్పించే విషయాలకు దూరంగా ఉండాలని విద్యార్థినులకు సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ను గుర్తించే విధానం వివరించారు. ఏ ఆపద వచ్చినా వెంటనే డయల్ 112 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి వేధింపులైనా భయపడకుండా వెంటనే తెలియజేయాలని కోరారు. 20 సంవత్సరాలు తలదించి చదివితే 80 సంవత్సరాలు తలెత్తుకుని బతికే అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించారు. క్రమశిక్షణ, సాధనే చాలా కీలకమని అన్నారు. కార్యక్రమం లో జంగారెడ్డిగూడెం సిఐ ఎంవి.సుభాష్, ఎస్ఐ వీరప్రసాద్, పోలీసు సిబ్బంది, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి "వన్-కే వాక్" ర్యాలీని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రెండో అదనప జిల్లా జడ్జి యు.ఇందిరాప్రియదర్శిని జెండా ఊపి ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పౌరులను చైతన్య పరచడం కోసం ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఏడో అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కెకెవి.బుల్లికృష్ణ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి పిఎస్‌విబి.కృష్ణసాయి తేజ పాల్గొన్నారు.

కామవరపుకోట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.మల్లేశ్వరరావు అధ్యక్షతన నేడు రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు అడ్వకేట్ టి.శ్రీనివాసరావు మానవ హక్కుల ప్రాముఖ్యత, చట్టాల గురించి తెలిపారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ అంబటి జయ ప్రసంగిస్తూ హక్కులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు సమాజంలో పౌరులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా హక్కులపై అవగాహన ర్యాలీతో పాటు పోస్టర్స్ ప్రెజెంటేషన్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఐక్యూ ఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు ధారావతు మల్లేష్, ఎం.ఉషారాణి పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నూజివీడు శారద డిగ్రీ కళాశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రావణి పాల్గొని మాట్లాడుతూ ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించే హక్కు ఉంటుందని మనకు రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. ప్రతిఒక్కరూ బాగా చదువుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని తెలిపారు. ప్రతిఒక్కరూ తల్లిదండ్రులు చెప్పిన మాట వినాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ ప్రెసిడెంట్ ఐ.సత్యప్రకాష్, అడ్వకేట్ ఎస్‌కెడి.ప్రసాద్, కాలేజీ ఛైర్మన్, ప్రిన్సిపల్, కాలేజీ లెక్చరర్స్ అండ్ స్టాఫ్, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల చులకన భావం తగదు

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

దళిత విద్యార్థుల పట్ల చులకన భావం చట్టవిరుదమని, కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల ఆరో తేదీన తిరుమలాపురం గ్రామంలో జరిగిన ప్రజా ప్రతినిధుల కార్యక్రమంలో తహశీల్దార్, జెడ్‌పిటిసి సభ్యులు, తదితరులు స్కూల్ పర్యటనలో భాగంగా వారికి ఘనంగా ఆహ్వానించేందుకు అక్కడ ఉన్న దళిత సామాజిక తరగతికి చెందిన స్కూల్ పిల్లలను పువ్వుల పళ్లెలతో ఇరువైపులా ఎండలో నిల్చోబెట్టారని, ఘన స్వాగతం పలికే క్రమంలో పూలు జిమ్మించుకునేందుకు విద్యార్థులను ఉపయోగించుకోవడం చట్ట విరుద్ధ నేరమన్నారు. చట్టాలు అమలు చేయాల్సిన అధికారులు ఇలాంటి కార్యక్రమాల్లో జరుగుతున్న అన్యాయాలను పరిశీలించకపోవడం దారుణమన్నారు. కలెక్టర్ స్పందించి ఈ సంఘటనకు కారణమైన ఎంఇఒపై, సంబంధిత ఉపాధ్యాయులపై, ఆర్భాటాలకు పాల్పడిన అధికారులపై, ప్రజా ప్రతినిధులపై సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. విద్యార్థులను భావితరాల పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులకు బానిసలుగా మారుస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను బహిరంగపరచాలని, లేకపోతే కెవిపిఎస్, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.నాని, జె.రాంబాబు, వి.సుబ్రహ్మణ్యం, ఎం.సునీల్ పాల్గొన్నారు

కోదండరాముని సన్నిధిలో మంత్రి

ప్రజాశక్తి - ముసునూరు

ముసునూరులోని కోదండరామస్వామి ఆలయాన్ని మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మానికల గంగాధర్, టిడిపి మండలాధ్యక్షులు గద్దె రఘుబాబు, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి కొండేటి బాబి, నేతలు పొట్లూరి మహేంద్ర వర్మ, లక్ష్మీ ప్రసన్న, టి రంగారావు, దేవినేని డలరామ్, దేవినేని శ్రీధర్, తోట శ్రీను, గార్లపాటి నరసింహారావు, గద్దల మోహనరావు, మేదరమెట్ల సురేంద్ర, సూర్యదేవర శ్రీనివాసరావు, మానికల శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

నిత్యాన్నదానానికి కూరగాయల వితరణ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణ పరిధిలోని శ్రీరామకృష్ణ సేవాసమితిలో తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కూరగాయలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి ఛైర్మన్, రిటైర్డ్ విఆర్‌ఒ పంద్రంగి సత్య నారాయణమూర్తి, బ్రహ్మచారి భాస్కరన్ స్వామీజీ మాట్లాడుతూ యువ న్యాయవాది తిరివీధి కృష్ణ దాతృత్వంతో కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ అందించడం అభినందనీయమన్నారు. సేవాసమితిలో నిత్యం వయోవృద్ధులు, వికలాం గులు 40 మందికి నిత్యాన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం వేళ మరో 40 మంది చిన్నారి విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పడంతో పాటు భోజనం అందించనున్నట్లు తెలిపారు. తిరివీధి లక్ష్మీరామారావు సేవా ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ తిరివీధి కృష్ణ అనేక పర్యాయాలు కూరగాయలు వితరణగా అందించినట్లు తెలిపారు. కృష్ణ ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో సొంత నిధులు, మరికొన్ని విధాలుగా స్నేహితులు, సన్నిహితులు, దాతల సహకారంతో కూరగాయలు, బియ్యం, న్యూట్రిషన్ ఫుడ్ వితరణగా అందించడం అభినందనీయమన్నారు. యువ న్యాయవాది తిరివీధి కృష్ణ

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం సుబ్బమ్మపేట రోడ్డులో నివాసం ఉంటున్న లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న పెట్లూరి వెంకట సీతారామయ్యకు షుగర్ వల్ల కాలి మూడు వేళ్లు తీసివేశారు. ఇతని భార్య పక్షవాతం వల్ల అనారోగ్యంతో ఉన్నారు. వారికి నైతిక సహకారంగా మానవత సంస్థ తరపున రూ.ఐదు వేలు, సంస్థ అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ రూ.500 మొత్తం రూ.5500 సహాయం చేశారు. కన్నా లక్ష్మణరావు వారి కుటుంబానికి బట్టలు, దుప్పట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ కన్వీనర్ త్రిపుర రమేష్, ఆడిట్ ఛైర్మన్ దల్లి కేదారేశ్వరెడ్డి, కార్యవర్గ సభ్యులు తన్నీర్ రామకృష్ణ, కొరియర్ రమేష్, ఆత్మీయ సహకార కమిటీ అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, సభ్యులు కన్నా లక్ష్మణరావు, వెంకన్నబాబు, అయ్యన్న, మానవత సభ్యులు దొమ్మేటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

కొయ్యలగూడెం : మండలంలోని బయ్యన్నగూడెం నుంచి రేగులకుంట వరకు సుమారు రూ.మూడు కోట్ల వ్యయంతో నిర్మించే నూతన రహదారి పనులకు పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అత్యంత ముఖ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

సిపిఐ ధర్నాలో నేతలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరులో...

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకాన్ని భూమిలేని కౌలు రైతులకు అందించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్ డిమాండ్ చేశారు. సిపిఐ, రైతుసంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా వ్యవసాయ శాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకంతోపాటు బ్యాంకు రుణాలు ఇవ్వాలని, అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలని నినదించారు. ప్రభాకర్‌తోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు బండి వెంకటేశ్వరరావు,ఉప్పులూరి హేమశంకర్, అడ్డగర్ల లక్ష్మి ఇందిర, మావూరి విజయ పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: వరికి, మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎరువులు రాయితీపై ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి చోడెం దుర్గ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ చలపతిరావుకు బుధవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బేతి కిషోర్, తెలం మునేశ్వరరావు, కురుసం రవీంద్ర, చోడెం గణేష్, ముద్దుల ముత్యాలమ్మ, చొడెం రమణ, బత్తిన సింగారమ్మ, అప్పలస్వామి, మంగ పాల్గొన్నారు.

వేలేరుపాడు రూరల్: స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. ధాన్యం, పత్తి మొక్కజొన్న తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతోపాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్‌డి.మునీర్, కారం దారయ్య, బాడిస రాము పాల్గొన్నారు.

మట్టి నమూనా సేకరణపై అవగాహన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం నూజివీడు మండల వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు పాఠశాల విద్యార్థులకు మట్టి నమూనా సేకరణ, పరీక్ష చేసే విధానంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.అనురాధ, రైతు సేవా కేంద్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కలిదిండి

పోటీ పరీక్షలకు గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పోటీ పరీక్షలపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు జనరల్ స్టడీస్, అర్థమేటిక్, రీజనింగ్ ప్రాముఖ్యతను వివరించారు. గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివి ఈ స్థాయిలో ఉన్నానన్నారు. ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అవగాహన పెంపొందించుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు సూచించారు. శాఖా గ్రంథాలయాధికారి జె.రమేష్‌బాబు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా అడవికొలను గ్రామం, నిడమర్రు మండలం, ఏలూరు జిల్లా నందు గల శ్రీ కేశవ స్వామి దేవాలయములో షెడ్ వేయుటకు రూ.3.25 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్‌సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం/- కార్యనిర్వాహణాధికారి

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
E.P 982 /2024 in O.S.187/2023

Between:
Basswa Krishna Prasad .. **DHR**
And:
Yuga Sainath Meena Ambica .. **JDR**

NOTICE

To,
Yuga Sainath Meena Ambica, W/o. Ramalinga Guruswamy Yuga Sainath, Aged 64 years, R/o. D.No.5-4-24/C, Meenakshi Devi Street, Near Meena Biscuit Company, Mentevaari Street, Bheemavaram, West Godavari District ... **JDR**

Sri Baswa Krishna Prasad filed the above EP 982/2024 against you and it was posted to **29-12-2025** for your appearance. Therefore you are here by directed by the HON'BLE PRINCIPAL DISTRICT JUDGE COURT AT VISAKHAPATNAM to appear before the said COURT or through your advocate on **29-12-2025 at 10.30AM** failing which matter will be heard in your absence.

TALLURI RAVI KUMAR, ADVOCATE,
30-7-17, Ranga Street,
Visakhapatnam, **Mobile: 9848722288**

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
E.P 981 /2024 in O.S.189/2023

Between:
Baswa Krishna Prasad & another .. **DHR**
And:
Ramalinga Guru Swamy Yuga Sainath .. **JDR**

NOTICE

To,
Ramalinga Guru Swamy Yuga Sainath. S/O Ramalinga Guru Swamy Modaliar aged 68 years, R/o. D.No.5-4-24/C, Meenakshi Devi Street, Near Meena Biscuit Company, Mentevaari Street, Bheemavaram, West Godavari District ... **JDR**

Sri Baswa Krishna Prasad & another filed the above EP 981/2024 against you and it was posted to **29-12-2025** for your appearance. Therefore you are here by directed by the HON'BLE PRINCIPAL DISTRICT JUDGE COURT AT VISAKHAPATNAM to appear before the said COURT or through your advocate on **29-12-2025 at 10.30AM** failing which matter will be heard in your absence.

TALLURI RAVI KUMAR, ADVOCATE,
30-7-17, Ranga Street,
Visakhapatnam, **Mobile: 9848722288**

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
E.P 980 /2024 in O.S.189/2023

Between:
Baswa Kalpana .. **DHR**
And:
Yuga Sainath Guru Narayana Swamy .. **JDR**

NOTICE

To,
Yuga Sainath Guru Narayana Swamy. S/O Ramalinga Guru Swamy, aged 69 years, R/o. D.No. 5-4-24/C, Meenakshi Devi Street, Near Meena Biscuit Company, Mentevaari Street, Bheemavaram, West Godavari District ... **JDR**

Sri Baswa Krishna Prasad filed the above EP 980/2024 against you and it was posted to 29-12-2025 for your appearance. Therefore you are here by directed by the HON'BLE PRINCIPAL DISTRICT JUDGE COURT AT VISAKHAPATNAM to appear before the said COURT or through your advocate on 29-12-2025 at 10.30AM failing which matter will be heard in your absence.

TALLURI RAVI KUMAR, ADVOCATE,
30-7-17, Ranga Street,
Visakhapatnam, **Mobile: 9848722288**

IN THE COURT OF Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE, ELURU
O.S.No.319/2019

Between:
Union Bank of India rep. by its Senior Manager, Bazar Branch, Eluru ...Plaintiff
Vs
1.Sri Chenna Malleswara Rao (Died) and Others ...Defendants

నోటీసు

పై నంబరు దావాను వాది బ్యాంకు మీలో ఒకటవ వారి వద్ద నుండి రావలసిన బాకీని రాబట్టుకొనుటకై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఒకటవ ప్రతివాది చనిపోయిన కారణముచే వారి యొక్క వారసులుగా మీలో 2 to 4 వారలను పై దావాలో 2 to 4 ప్రతివాదులుగా చేర్చి, సదరు దావాలో ఎన్ని పర్యాయములు మీకు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. దానిపై కోర్టు వారు మీకు పేపరు పబ్లికేషన్ ద్వారా సమన్లు జారీ చేయమని ఆర్డరు వేసియున్నారు.

కావున మీలో 2 to 4 ప్రతివాదులైన 2.శ్రీమతి చెన్నా భవానీ లక్ష్మి, W/o.మల్లేశ్వరరావు 3.చెన్నా ప్రసాదు, S/o.మల్లేశ్వరరావు, D.No.7C-6-12, తూర్పు వీధి, ఏలూరు మరియు 4.శ్రీమతి గున్నం మల్లిక, W/o.కిషోర్ కుమార్, బాలాజీనగర్, చాటపర్రు రోడ్, ఏలూరు వారలు ది.31-12-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు పైకోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనియెడల దావా మీ పరోక్షమందు విచారించబడును.

కర్లపాలెపు కళ్యాణి,
అడ్వకేటు, ఏలూరు.